# ప్రజా సమస్యలపై తక్షణం స్పందించండి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

కూసుమంచి, జనవరి 31: అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్యలపై తక్షణం స్పందించి పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో పలు శాఖల అధికారులతో మంత్రి మాట్లాడారు. ప్రజల అవ సరాలకు తగ్గట్టుగా పనిచేయాలని, ప్రజలకు ఉద్యోగులు అందుబాటులో ఉండాలన్నారు. గోరీ పాడుతండా-రాజుపేట రోడ్డుకు రూ.1.35 కోట్లు, బూరేనిగుట్టతండా రోడ్డు రూ.1 కోటి, లింగా రంతండా రోడ్లకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి పీహెచ్‌సీలోని హోమియో ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.15 లక్షలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు.

### ప్రజలతో ముఖాముఖి..

కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలతోపాటు ప్రజాప్రతినిధులతో మంత్రి పొంగులేటి ముఖాము ఖీగా మాట్లాడారు. దేవాలయ, ప్రభుత్వ భూములు అక్రమణలకు గురికావొద్దని అధికారు లను ఆదేశించారు. నకిలీ వరి విత్తనాలతో 60 మంది రైతులు నష్టపోయారని నేలకొండపల్లి రైతులు మంత్రికి విన్నించారు. నకిలీ విత్తనాలు అయితే వారిపై పీడీ నమోదు చేయాలని అధి కారులను ఆదేశించారు. రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, విజయ్‌బాయి, ఎంపీపీ శ్రీను, వజ్జా రమ్య, బోడా మంగీలాల్, మల్లారెడ్డి, జగదీశ్, రవి, శాఖమూరి రమేశ్, అశోక్, సుధాకర్ రెడ్డి, వెంకటరెడ్డి, గురవయ్య, హపీజుద్దీన్, గోపాల్‌రావు, దండా పుల్లయ్య, సీతారాములు, భద్రయ్య, దామోదర్‌రెడ్డి, భద్రం, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఆర్డీవో నగేశ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీరామ్, అధికారులు సులోచన, ఆంజనేయస్వామి, కోక్యానా యక్, విజయ్‌చంద్ర, రమాదవి, సంపత్‌కుమార్, బస్వారెడ్డి, జితేందర్‌రెడ్డి, రమేశ్ కుమార్ పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన 68 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం క్యాంపు కార్యాల



కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పొంగులేటి

యంలో పంపిణీ చేశారు. సోమ్లాతండాకు చెందిన గోబ్రియా ఇటీవల విద్యుత్ షాక్‌తో మర ణించటంతో ఆయన భార్య అచ్చమ్మకు రూ.5 లక్షల చెక్కు అందజేశారు. అనంతరం కూసు మంచి మండలం జీళ్లచెరువులోని ఆలయ భూములు, గుట్టల్లో అక్రమంగా మట్టి తవ్వకాలపై దేవాదాయశాఖ కమిషనర్ సులోచనతో మంత్రి మాట్లాడారు.

### అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించాలి..

ఖమ్మం రూరల్, జనవరి 31: అభివృద్ధి, సంక్షేమంపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలం పరిధిలోని 59,60 డివి జన్లు దానవాయిగూడెం, రామన్నపేట కాలనీలతోపాటు, ఒకటవ డివిజన్ కైకొండాయిగూ డెంలో మంత్రి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను కలుసుకొని సమ స్యలపై ఆరా తీశారు. నగర కమిషనర్ ఆదర్శ్ సురభితో కలసి స్వయంగా బైక్‌పై వీధుల్లో తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్ పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాభివృద్ధి

**జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు**

ఎర్రుపాలెం, జనవరి 31: కేసీఆర్ హయాంలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం జరిగింది. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ముందుగా వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పల్లెల అభివృద్ధికి అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, ఎంపీడీవో శ్రీనివాస రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, సర్పంచ్‌లు, కార్య దర్శులు పాల్గొన్నారు.

### విద్యాభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి ..



విద్యార్థి సామర్థ్యాలను పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల

మధిర, జనవరి 31: రాష్ట్రంలో అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. బుధవారం మధిర మండలంలోని మాటూరులో మనఊరు- మనబడి పథకం ద్వారా మంజూరైన పనులను ఆయన పరిశీలించారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పాఠశా లను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. అనంతరం ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వరరావు సతీమణి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరా మర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల బాధ్యులు రావూరి శ్రీనివాసరావు, సెక్రటరీ బొగ్గుల భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ ఎర్రయ్య, సత్యనారాయణరెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 31 : ఎమ్మెల్సీ ఎన్నిక నేప థ్యంలో జిల్లాల పరిధిలోని పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి విజయలక్ష్మి బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఇంటర్ విద్యలోని ప్రిన్సిపాల్, లెక్చరర్లు, లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఓటును నమోదు చేసుకోవాలన్నారు.

## తాటి, ఈత చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం రూరల్, జనవరి 31: కల్లుగీత కార్మికుల జీవ నాదారమైన తాటి, ఈత చెట్లను నరికిన వారిపై ఎక్సై జ్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండం కరుణాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని గోళ్లపాడులోని సంఘం కార్యాలయంలో ఆయన సంఘ సభ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్క రించారు. గడ్డమీద వెంకటేశ్వర్లు, సంగయ్య, వెంకటేశ్వర్లు, గుండు రమేష్, గుండు శ్రీను, సంపెట శ్రీను, సుదర్శన్, రత్నం, వెంకటనారాయణ, నాగయ్య, రామాంజనేయులు, సైదులు, బుచ్చయ్య పాల్గొన్నారు.

## గద్దర్ చిత్రపటానికి నివాళి

గద్దర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఖమ్మం, జనవరి 31 : ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఖమ్మం జిల్లాకు విడదీయరాని బంధం ఉందని, ప్రజా ఉద్యమాలు ఉన్నంత వరకు గద్దర్ జీవించే ఉంటారని పలువురు నాయకులు పేర్కొన్నారు. బుధ వారం గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళి అర్పించారు. దేవిరెడ్డి విజయ్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో అరపల్లి విద్యాసాగర్‌రావు, గుంతేటి వీర భద్రం, గోపగాని శంకర్రావు, కాకి భాస్కర్ మాట్లాడుతూ గద్దర్ పాట తెలుగు నేలపై విశే షమైందన్నారు. కార్యక్రమంలో చిర్ర రవి, లింగాల రవికుమార్, బెజ్జంకి ప్రభాకర్‌చారి, పమ్మి రవి, పాగి వెంకన్న, వెంకట్, గుమ్మడి కనకరాజు, నరేందర్, తేల్లూరి వెంకట్, కే రామారావు, సోమరాజు, బి.మిన్ను, నాగేశ్వరరావు, జింగిపల్లి రవి పాల్గొన్నారు.

## పదోతరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి

**కలెక్టర్ వీపీ గౌతమ్**

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 31 : పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులను సమాయత్తం చేయాలని, ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంపొందించాలని కలెక్టర్ వీపీ గౌతమ్ విద్యాశాఖాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అధి కారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో సామర్థ్యాలను పెంపొందించడానికి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలును పెంపొందించాల న్నారు. ఇంగ్లిష్ మీడియం బోధనను పటిష్టంగా అమలు చేయాలని సూచిం చారు. వర్క్‌బుక్స్, అభ్యాస దీపికలు, ఇతర డిజిటల్ వస్తువుల వినియో గంతో విద్యాప్రమాణాలను పెంపొందించాలన్నారు. వెనుకబడి ఉన్న విద్యా ర్థులను గుర్తించి ప్రత్యేకంగా ఆయా సబ్జెక్ట్‌ల ఉపాధ్యాయులతో సందేహాలను నివృత్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలె క్టర్ సత్యప్రసాద్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్‌సింగ్, డీఈవో సోమశే ఖరశర్మ, విజయ, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా టౌన్, జనవరి 31: రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరి ష్కరిస్తామని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం జరిగిన రిటైర్డు ఉద్యోగుల సంఘం వైరా మండల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈ సదస్సులో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం అంద జేశారు. విశ్రాంతి ఉద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### ఫ్లవర్ షాప్ యూనియన్ నేతల వినతి..

వైరాటౌన్, జనవరి 31: వైరా టౌన్‌లో ఉన్న ఫ్లవర్ షాప్స్ నూతనంగా యూనియన్ కమిటీ వేసుకున్న సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ మోరు శ్రీకాంత్, యూనియన్ సభ్యులు వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనం తరం మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్‌ను కూడా కలిశారు.

## 'పేదల నేస్తం' సేవలు అభినందనీయం

**ఎమ్మెల్యే రాగమయి**



బాధితునికి సాయం అందిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి టౌన్, జనవరి 31 : పేదల నేస్తం సేవా సంఘం సేవలు అభి నందనీయమని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సేవా సంఘం సేక రించిన రూ.41,124 విరాళాన్ని ఎమ్మెల్యే బుధవారం ఫోన్‌పే ద్వారా అనా రోగ్యంతో బాధపడుతున్న ఇనపనూరి రాధాకృష్ణకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదలనేస్తం వ్యవస్థాపకుడు పాలడుగు దుర్గాప్రసాద్ ఆధ్వ ర్యంలో విరాళాలను సేకరించడం గొప్ప విషయమని, సాయం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో గండ్ర ఉషశ్రీ, నరేశ్, అబీద్, పాషా, భావన్, చైతన్య, కమల్‌పాషా, ప్రసాద్, వజ్రమ్మ, సైదేశ్వరి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎంవీఐ

సత్తుపల్లి, జనవరి 31 : ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అందరి బాధ్యత అని, నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. రవాణాశాఖ యూనిట్ కార్యాల యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నూతన లైసెన్స్ రెన్యువల్, వాహన రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారికి నిబంధనలపై బుధవారం అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వాహనదారులు, కార్యా లయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన పారిశ్రామికవేత్తలు

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): రాష్ట్రానికి చెందిన పలు వురు పారిశ్రామికవేత్తలు బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఖమ్మం జిల్లాకు చెందిన బిల్డర్ తాండ్ర వినోద్ రావు, జహీరాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గానికి చెందిన సైంటిస్ట్, ఫార్మా కంపెనీ యజమాని పైడి ఎల్లారెడ్డి, వరంగల్‌కు చెందిన బ్యాంకింగ్ నిపుణులు గాండే సుధాకర్ పార్టీలో చేరారని ఈటల తెలిపారు. ప్రధాని మోదీ పది సంవత్సరాల పాలన చూసి చాలామంది బీజేపీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు.

## మార్చి 3 నుంచి మూడు విప్లవపార్టీల విలీన మహాసభలు

**సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి 'పోటు'**

మాట్లాడుతున్న పోటు రంగారావు

ఖమ్మం, జనవరి 31 : సమసమాజ స్థాపన కోసం పనిచేస్తున్న పార్టీ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) అని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగా రావు అన్నారు. బుధ వారం ఖమ్మంలోని రామనరసయ్య విజ్ఞానకేంద్రంలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా, సీపీఐ ఎంఎల్ఆర్ఐ, పీసీసీ సీపీఐ ఎంఎల్ ఐక్యత జాతీయ మహాస భలు మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఆహ్వా నసంఘం ఏర్పాటు సభ పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోటు రంగారావు మాట్లాడుతూ మూడు విప్లవపార్టీలు ఒకే పార్టీలో విలీనం కాబోతున్నాయని, 14 రాష్ట్రాల్లో వివిధ స్థాయిలో పనిచేసే పార్టీలు ఒకే అవగాహనకు వచ్చి ఐక్యంకాబోతు న్నట్లు తెలిపారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది వడ్డేల్లి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. మనోహర్రాజు, కోశాధికారిగా గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షు లుగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రాయల చంద్రశేఖర్, డాక్టర్ కె.జగ దీశ్‌బాబు, పుసులూరి నరేందర్, వై కృష్ణయ్య, పి రవిమారుతి, కాకి భాస్కర్, రాయల రవికుమార్ పేర్కొన్నారు.

## మహనీయుల ఆశయాలను సాధిద్దాం

గ్రామస్తులతో జడ్పీ చైర్మన్ లింగాల

చింతకాని, జనవరి 31 : స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహ నీయుల ఆశయాలను సాధించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, అన్నారు. మండల పరిధిలోని తిర్లాపురంలో సర్పంచ్ దంపతులు బండి రమాదేవి, రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి, అంబేద్కర్, గాంధీ విగ్రహాలను వారు ఆవి ష్కరించారు. రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, బండి రమాదేవి, పెంట్యాల పుల్లయ్య, హనుమం తరావు, రమేష్, శ్రీనివాసరావు, వెంకట్రామారావు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్‌పై కేసు

కూసుమంచి, జనవరి 31: మండల పరిధిలోని కేశ్వాపురంలో బుధవారం చైన్‌స్నాచింగ్‌పై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. గ్రామానికి చెందిన తాళ్లూరి మంగమ్మ రోడ్డుపై వెళ్తుండగా గమ నించిన గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను అడ్డగించి ఆమె మెడ లోని సుమారు రెండున్నర తులాల బంగారపు గొలుసును లాక్కొని పారారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయ హుండీ లెక్కింపు

పెనుబల్లి, జనవరి 31 : వంగముత్యాలబంజర గ్రామ అభయాంజనేయస్వామి ఆలయంలో బుధ వారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కించగా రూ.60 వేలు ఆదాయం లభించింది. ఆలయ ముఖ మండప నిర్మాణానికి భక్తులు ఇచ్చిన రూ.75,116 మొత్తం ఆలయ సభ్యులు అనుమోలు సాంబశివరావు ఆలయ ట్రెజరర్ పొన్నగంటి వినాయకప్రసాద్, మిట్ట పల్లి నరేంద్రకు అప్పగించారు.

### ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

బోనకల్లు, జనవరి 31: కలకోట దళితవాడలో అక్ర మంగా ఇళ్ల స్థలాలను ఆక్రమిస్తున్న ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తహ సీల్దార్ అనిశెట్టి పున్నంచందర్‌కు సీపీఐ జిల్లా సమితి సభ్యుడు తూము రోషన్‌కుమార్, మండల కార్యదర్శి యంగల ఆనందరావు బుధవారం వినతి అందజేశారు.

### విద్యార్థులకు అల్పాహారం

కొణిజర్ల, జనవరి 31: మండల పరిధిలోని పెద్దగో పతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులందరూ వందశాతం ఉత్తీర్ణత సాధిం చాలని ఆకాంక్షించారు. అల్పాహారం అందించడానికి పెద్దగోపతి ఎంపీటీసీ వడ్డే నారాయణ ముందుకురా వడం అభినందనీయమన్నారు. అనంతరం చిన్నగోప తిలో పల్లె దవాఖానను ప్రారంభించారు.

## సైబర్ నేరాలపై అవగాహన

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 31 : నగరంలోని ఆర్జేసీ డిగ్రీ కళా శాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఎస్ రంజిత్ మాట్లాడుతూ సోషల్ మీడియా, సామా జిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలవాల లింగయ్య, ఇన్‌చార్జి వెంక టరెడ్డి పాల్గొన్నారు.

### తమ్మినేనికి పరామర్శ

ఖమ్మం రూరల్, జనవరి 31: ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మి నేని వీరభద్రంను బుధవారం ఆ పార్టీ నాయకులు హైదరాబా ద్‌లో తమ్మినేని స్వగృహంలో పరామర్శించారు. తెల్దారుపల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య, నాయకులు బత్తినేని వెంకటేశ్వర రావు, రాయల వెంకటేశ్వర్లు పరామర్శించిన వారిలో ఉన్నారు.

### సత్తాచాటిన విద్యార్థులు

ఖమ్మం రూరల్, జనవరి 31: కో ఆప్స్ చెన్నై సాంకేతిక సంస్థ చేప ట్టిన వర్చువల్ నియామకాల్లో ప్రియదర్శిని మహిళా ఇంజినీరిగ్ కళాశాల విద్యార్థినులు సత్తా చాటినట్లు కళాశాల చైర్మన్ కాట్రి పల్లి నవీన్‌బాబు తెలిపారు. మొత్తం 106 మంది పాల్గొనగా 15 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచారని, ఎంపికైన విద్యార్థులను ఆయన కళాశాల నిర్వాహకులతో కలిసి అభినందించారు.

### వలస కూలీలకు రగ్గుల పంపిణీ

కారేపల్లి, జనవరి 31: మండల పరిధిలోని చీమలపాడు సమీ పంలోని అటవీ ప్రాంతంలో ఉంటున్న వలస కూలీలకు స్థానిక ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో రగ్గులను పంపిణీ చేశారు.

HDFC BANK HDFC బ్యాంక్ లిమిటెడ్
డి.నెం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500 016, మొబైల్: +91-9010878625.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడే అనుబంధం IV ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వివరాలు దిగువ ఇవ్వబడినవి:

| వినియోగదారు పేరు | 13(2) నోటీసు తేది | నోటీసు మొత్తం |
|---|---|---|
| 1) ఎక్సెల్ (Excel) ఆటోకేర్; ప్రాతినిధ్యం వహించు దాని ప్రొపైటర్: పుష్పాల అంజి | 11/09/23 | రూ.17,55,377/- (పదిహేడు లక్షల యాభై ఐదు వేల మూడు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) |

స్థిరాస్తుల వివరణ: ఆస్తి షెడ్యూల్-1: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, బాలానగర్ రెవెన్యూ మండలం, హైదర్ నగర్ గ్రామం వద్దగల భవ్యాస్ శ్రీనివాసం, సర్వే నెం. 76A, 77B, 77Aలో ఖాళీ భూమి భాగంపై 66 చ.గజాల (6755 చ.గజాల మొత్తంలో) విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతోసహా 2310 చ.అడుగుల (కామన్ ఏరియా కలుపుకుని) బిల్టప్ ఏరియాతో ఇం.నెం. 1-2-44/B5/405, నెం. 405 (నాలుగవ అంతస్తులో) కలిగిన ఫ్లాట్ యావత్తూ యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ విధానంలో తనఖా. సరిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: మెట్లు & ఖాళీ, దక్షిణం: ఖాళీ.
ఆస్తి షెడ్యూల్-2: ఖమ్మం సిటీ & జిల్లా, కవిరాజ్ నగర్ వద్దగల ఖానాపురం హవేలి రెవెన్యూ సర్వే నెం. 235 మొత్తంలో ప్లాట్ నెం. 4 & 5లో 600 చ.గజాలు లేదా 501.66 చ.మీటర్ల విస్తీర్ణం, నెం. 5-1-553 కలిగిన RCC రూఫ్ నివాస ఇల్లు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ విధానంలో తనఖా. సరిహద్దులు: తూర్పు: 30' వెడల్పు కార్పొరేషన్ రోడ్, పడమర: M.సుజాత (భర్త: నరసింహారావు) ప్లాట్ నెం. 3 (ఇం.నెం. 5-1-554), ఉత్తరం: 3'-0'' వెడల్పు కార్పొరేషన్ రోడ్, దక్షిణం: G.రవీంద్రబాబు ఇల్లు (ఇం.నెం. 5-1-552), ప్లాట్ నెం. 16 & 17.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 4 క్రింద ఆతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు 27 జనవరి, 2024న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తేది: 27-01-2024 అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ HDFC బ్యాంక్ లిమిటెడ్.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

కావలెను
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి
పర్వతనేని వీరయ్య S/o. (లేటు) రాములు, నివాసం : ఇ.నెం. 2-5-588/8/1, P.C.K. తోట, ఖమ్మం-త్రీ టౌన్, ఖమ్మం జిల్లా అను నేను పిల్లి చిన్న క్రిష్ణ తోట నుండి గాంధీచౌక్ ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ (డాక్యుమెంట్ నెం. 721/1994) పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Cell: 7036549277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెం